


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 18, డిసెంబర్ 2023 | పేజీలు: 04


# మేడారం జాతరను సక్సెస్ చేద్దాం..

- రూ.75 కోట్ల నిధులు విడుదల
- పనులు సత్వరం పూర్తి చేయాలి
- అధికారులతో మంత్రి దనసరి అనసూయ సీతక్క సమీక్ష




ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 17:

**కోటి మందితో** కొలువుదీరనున్న మేడారం జాతరను సమష్టిగా కృషిచేసి విజయవంతం చేయాల్సిన అవసరం అందరిపై ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఆమె మేడారం సమ్మక్క, సారలమ్మ వన దేవతలను దర్శించుకొని తల్లులకు ఎత్తు బంగారం చెల్లించారు. అనంతరం మేడారం జాతర-2024 పైన జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు రూ.75 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పెద్దఎత్తున మిగతా 2లో..



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

## పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 17:

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.ఆదివారం తొర్రూర్ పట్టణం కేంద్రంలోని నేమురుగొమ్ముల యతి రాజారావుపార్కులో బేస్ బాల్ క్రీడలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మిగతా 2లో..

# కాంట్రాక్టర్ టూ కేబినెట్ మినిస్టర్..





## కేసిఆర్‌ను ఢీకొట్టిన.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

## ఒక రైతు బిడ్డ నుంచి రాష్ట్ర మంత్రిగా..



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 17:

ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా.. ఒక రైతు బిడ్డ నుంచి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. సీఎం రేవంత్ తో పాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఒకరు. పొంగులేటి రాజకీయ ప్రస్థానం గమనిస్తే చాలా ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు కేసీఆర్ విధేయతగా ఉన్నప్పటికీ పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఆయన పార్టీ నుంచి వైదొలిగారు.కేసీఆర్ కు సవాల్ విసురుతూ.. కాంగ్రెస్ లో చేరి ఖమ్మంలో మెజారిటీ సీట్లను సాధించిపెట్టారు.దీంతో ఆయనకు తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ సర్కారులో మిగతా 2లో..







# మేడారం జాతరను సక్సెస్ చేద్దాం..

(మొదటిపేజీ తరువాయి..)

భక్తులు వచ్చే మేడారం జాతర విజయవంతం చేద్దామన్నారు. జాతర పనులు వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రెండు నెలల సమయం మాత్రమే ఉన్నందున, భక్తులకు అవసరమైన పనులు సకాలంలో పూర్తిచేసి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మేడారంలో పోలీస్ కమాండ్ రూమ్, కంట్రోల్ రూమ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ మాలోత్ కవిత, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.






# కాంట్రాక్టర్ టూ కేబినెట్ మినిస్టర్..

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి పదవి వరించింది.

**పొంగులేటి వ్యక్తిగత జీవితం..**

ఖమ్మం జిల్లాలోని నారాయణపురంలో పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ కుటుంబంలో 04 నవంబర్ 1965లో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు పొంగులేటి రాఘవరెడ్డి, తల్లి పేరు పొంగులేటి స్వరాజ్యం. ఆయన జీవిత భాగస్వా మి పొంగులేటి మాధురి. వీరికి ఇద్దరు సంతా నం ఉన్నారు. ఒక కుమారుడు, కుమార్తె. వ్యవసాయం కుటుంబం నుంచి కాంట్రాక్టర్ గా ప్రయాణం సాగించి, రాజకీయాల్లోకి వచ్చారు.

**రాజకీయ సంచలనం..:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి మరణించిన తర్వాత 2013లో ప్రస్తు తం ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. పొంగులేటి వైఎస్ జగన్ నాయకత్వంలోని వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గం నుంచి పోటీ చేశారు. నామా నాగేశ్వరరా వుపై దాదాపు 11 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి సంచలనం సృష్టించారు. అయితే, తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నా య క త్వం లో ని బీఆర్‌ఎస్ పార్టీలో ఆయన అనుచరులుగా మరో ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి చేరారు.



అప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ 2018 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఆయనకు టిక్కెట్ ఇవ్వనప్పటికీ కేసీఆర్ కు విధేయత చూపారు. ఇతర నాయకులు గెలుపు కోసం కృషి చేశారు. కానీ అనూహ్యంగా అప్పుడు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని ఆరోపణలతో రాజకీయ దుమారం మొదలైంది. బీఆర్‌ఎస్-పొంగులేటి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. పార్టీలో తనకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని భావించిన పొంగులేటి.. డైరెక్టుగా కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. బహిరంగంగానే ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసి సంచలనానికి తెరలేపారు.

**కాంగ్రెస్‌లో చేరిక.. బీఆర్‌ఎస్‌కు సవాలు..**

అధికార పార్టీలో ఉంటూ ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో ఆగ్రహించిన బీఆర్‌ఎస్.. పొంగులేటిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అప్పటివరకు విమర్శలకు పరిమితమైన పొంగులేటి.. తనను సస్పెండ్ చేసిన తర్వాత కాంగ్రెస్ లో చేరి, కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఖమ్మంలో 10 సీట్లు కాంగ్రెస్ కు అందిస్తానని తన మాటను నిలబెట్టుకు న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. 2014-2019 మధ్య ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 56,650 ఓట్ల భారీ మెజారిటీతో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.





# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రారంభించారు.ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ..యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తల్లిదండ్రులు కూడా సహకరించాలని అన్నారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రభుత్వం తరఫున కూడా క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు..నేను కూడా స్కూల్ లో ఉన్నప్పుడు రన్నింగ్ లో ఫస్ట్ ఉండేదాన్ని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ చదువులో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ జ్యోతి,రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఎంపీపీ తూ ర్పాటి చిన్న అంజయ్య జడ్పిటిసి మంగళంపెల్లి శ్రీనివాస్,క్రీడా కన్వీన ర్ చెడుపల్లి లింగయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్లు నరుకుటి గజానంద్. భూసాని రాము, మాజీ పిసిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,మండల అధ్యక్షులు సంతోష్, పెద్దగాని సోమయ్య, సోమన్న, మోహన్, కిషన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత ప్రయాణం..

# డీలాపడ్డ ఆర్టిసి బస్సు రవాణా

- బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- అధికారం చేజిక్కించుకోవడనికేనా మహిళలకు ఈ ఉచిత ప్రయాణం?
- అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ లో గంటల పాటు బస్సుల కోసం పడిగాపులు కాసున్న ప్రయాణికులు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 17:




అధికారం చేజిక్కించుకోవడానికేనా... మహిళలకు ఈ ఉచిత ప్రయాణం పెట్టింద్రు, బాగానే ఉంది కానీ ఆచరణలో పెట్టడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయ్యిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారం చేజిక్కించుకున్న తర్వాత ఒక మాటలాగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తయారైందని పలువురు ప్రయాణికులు, మహిళలు విమర్శిస్తున్నారు. ఎన్నికల అనంతరం ఆర్టిసి బస్సు సౌకర్యం లావాదేవీలతో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా బస్సు ప్రయాణం సాఫీగా సాగేదని, అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలలో ఒకటైన పథకం మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టి సకాలంలో బస్సులు నడపకపోవడం పట్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పలువురు విమర్శిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం పేరుతో సరైన సమయంలో ఆర్టీసీ బస్సులు నడపకపోవడం పట్ల సుదూర ప్రాంతాలకు వెళ్లే మహిళలు, ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్లలో గంటల కొద్ది వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మహిళాలోకం అంటుంది. ఈ ఉచిత ప్రయాణం లేకున్నా బాగుండు, పేరుకు మాత్రమే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని పెట్టి బస్సులు నడిపించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం తీరిన బస్సులలో సీటు కెపాసిటీని మించి ఒక్కో బస్సులో 100కు పైగా మహిళలతో పాటు పలువురు ప్రయాణిస్తున్నారు. కాలం చెల్లిన బస్సులను నడిపించడం పట్ల ప్రయాణికులు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాసిన దుస్థితి నెలకొందని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో వివిధ ప్రాంతాలకు వెళ్లే మహిళలు, ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి బస్టాండ్లో వేచి చూడవలసి వచ్చిందని ప్రనికులు ఆరోపిస్తున్నారు. అధికారం లో ఉన్న కాంగ్రెస్ పాలనలో బస్సులను మహిళల కోసం ఉచితంగా నడిపించడం ప్రయాణికుల రద్దీ రోజురోజుకు ఎక్కువవుతుంది. ఆదివారం అచ్చంపేట బస్టాండులో బస్సులు లేక ఏదో ఒక బస్సు వస్తే ఆ బస్సుకు ఎక్కేందుకు ప్రయాణికులు తోపులాటలు, ఘర్షణలు చేసుకుంటూ దిక్కుతోచని పరిస్థితిలో బస్సులో ఎక్కుతున్నారు. ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీకి భారీ నష్టం చేకూరే పరిస్థితి నెలకొంది. మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా జరిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలు చేపట్టాలని మహిళలు కోరుతున్నారు. ఇంతకుముందు నడిచే విధంగా బస్సులను ప్రయాణికులకు సరిపడే విధంగా బస్సులను పెంచాలని కోరారు.



## మేడారం జాతరకు వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్

హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 17:

మేడారం జాతరకు వెళ్లే భక్తులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త వినిపించింది. జాతర కోసం స్పెషల్ బస్సులను నడుపనున్నట్టు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. డిసెంబర్ 17 నుంచే మేడారానికి స్పెషల్ బస్సు సర్వీసులు ప్రారంభించనున్నట్లు వరంగల్ ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత తెలిపారు. హన్మకొండ బస్టాండ్ నుంచి ప్రతి బుధవారం, ఆదివారం సెలవు దినాల్లో మేడారానికి స్పెషల్ బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. ఈ రోజుల్లో ప్రతి 45 నిమిషాలకు ఒక స్పెషల్ బస్సు అందుబాటులో ఉంటుందన వివరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని శ్రీలత సూచించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర జరగనుంది. అయితే.. జాతరకు ముందు నుంచే భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటుంటారు. దీంతో.. ఆర్టీసీ అధికారులు ఈ స్పెషల్ బస్సులను నడిపించనున్నట్టు ప్రకటించారు. ములుగు జిల్లాలో ఎంతో వైభవంగా జరిగే మేడారం జాతరకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు చేస్తోంది. ఇందు కోసం రాష్ట్ర సర్కారు రూ.75 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఇందులో.. అత్యధికంగా గ్రామీణ నీటి సరఫరా శాఖకు 14.74 కోట్లు కేటాయించగా.. ఐటీడీఏ ఇంజినీరింగ్ శాఖకు 8.28 కోట్లు, పోలీస్ శాఖకు 10.50 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు 2.80 కోట్లు, రెవెన్యూ శాఖకు 5.25 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు 4.35కోట్లు కేటాయించింది సర్కారు ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించడంతో త్వరలోనే పనులు చేపట్టడానికి అధికారులు టెండర్లు పిలవనున్నారు.

## ధర్మసాగర్ ఇనుప రాతి గుట్టలను పరిరక్షించాలి

- ఇనుప రాతి గుట్టల అటవీ ప్రాంతాన్ని రిజర్వు ఫారెస్ట్ ఆక్సిజన్ జోన్ ప్రకటించాలి
- పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం

హన్మకొండ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 17:

పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక, జనవిజ్ఞాన వేదిక నిర్మాణ్ ఫౌండేషన్ ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ల అధ్వర్యం లో ధర్మసాగర్ మండలంలోని దేవునూరు గ్రామ సమీపంలోకి ఇనుప రాతి గుట్టల అటవీ ప్రాంతంలో పర్యావరణ ప్రేమికులు ధర్మసాగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో సుమారుగా పది కిలోమీటర్ల అటవీ నడక తో పాటు ట్రెక్కింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ.. అడవిలో చాలా చోట్ల జలజలా పారుతున్న సెలయేర్లు రకరకాల ఆయుర్వేద వృక్షాలు, పరికి, మొర్రి, జీలుగా పండ్ల పొదలు రకరకాల ఖనిజ సంపదయైన ఐరన్ అభ్రకం లాంటివి అపారంగా నిక్షిప్తమై ఉన్నాయి అని ఈ ఇనుప రాతి గుట్టల్లో మైనింగ్ మాఫియా చొరబడి అనుమతులకు అర్రులు చాచి చూస్తున్నది.. కాబట్టి నూతన ప్రజా ప్రభుత్వం తక్షణమే ఈ ఇనుప రాతి గుట్టలు రెండు జిల్లాలు నాలుగు మండలాలు,ఆరు గ్రామాల తో కూడి వుండి నాలుగు వేల ఎకరాల్లో విస్తరించి ఉన్నాయిన్నారు. అటవీ నడక అనంతరం పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక సమావేశం జరిపి ఈ డిమాండ్లను ప్రకటించింది.ఇనుపరాతి గుట్టల అటవీ ప్రాంతాన్ని సెక్షన్4 తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్ ద్వార రక్షిత రిజర్వుడ్ అటవీ ప్రాంతంగా ప్రకటించాలి.అక్రమ పట్టాలను రద్దు చేయాలి.అక్రమ మైనింగ్ కార్యకలాపాలను నిషేధించాలి.ట్రై సిటీకి అతి సమీపంలో వున్న ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా జిల్లా ప్రధాన ఆక్సిజన్ జోన్‌గా తీర్చి దిద్దాలి.ఈ సమావేశంలో శ్రావణ్ కుమార్,పిట్టల రవిబా బు, నల్లెల్ల రాజయ్య,ధర్మ ప్రకాశ్,సురేష్ రామానుజం, శ్రీనివాస్,సిన్మా మహేశ్వర్ రావు, శ్యాంసుందర్ శర్మ,వెం కట నారాయణ బృం దం, జావీద్ ,లలిత్ ,నవీన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,సుమ, మాధురి డా.లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన యూత్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 17:

ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు.డివిజన్ అధ్యక్షులుగా పందుల యాకన్న, ఉపాధ్యక్షులుగా గద్దల సతీష్, మంగళపల్లి సదిన్,ప్రధాన కార్యదర్శిగా వల్లపు రవి, కోశాధి కారిగా వేల్పుల క్రాంతి, సలహాదారులుగా శంకర బోయిన కార్తిక్, తొర్రూర్ మండల అధ్యక్షులుగా గద్దల శివ, ఉపాధ్యక్షు లుగా బొమ్మగాని మనోజ్,పొద్దిల మధు,కోశాధికారిగా ఈనెపల్లి సందీప్,ప్రధాన కార్యదర్శిగా మంగళపల్లి సాగర్, సలహాదా రులుగా అల్లి సాగర్, దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ధర్మా రపు మహేందర్, నెలకుదురు మండల అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా జాటోతు తరుణ్, సన్నూర్ అధ్యక్షులుగా ఎస్కె అజీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పందుల యాకన్న మాట్లాడు తూ ప్రభాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమాజానికి వి నోదాన్ని అందిస్తున్న సినిమా రంగాన్ని ఆదరించాలని కోరారు.



## జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా రిటైర్ ఉద్యోగులను సన్మానించిన బిఎల్ఆర్..

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 17:

మిర్యాలగూడ రిటైర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా నిర్వహించిన రిటైర్ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని రిటైర్ ఉద్యోగులను సన్మానించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి రిటైర్ ఉద్యోగుల సేవలు మాకు చాలా అవసరం వారి సలహాలు సూచనలు సేకరించి ముందుకు వెళ్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, నాయకులు మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ గారు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 17:

మున్సిపాలిటీ పరిధిలో 11 వార్డులో కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి-నాగరాజు పద్మావతి హాస్పిటల్ నుండి పెద్ద చెరువు కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు.. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోయినట్లు తెలిపారు.కోడ్ ముగియడంతో 11 వార్డులో అన్నీ సీసీ రోడ్డు మంజూరైన పనులు వేగవంతంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, మండల సోమన్న, చింతల రాజు, సందీప్, ప్రవీణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# నాళ్ళం శ్రీనివాస్‌ను సన్మానించిన శ్రీ శ్రీ కళా వేదిక..

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 17:

శ్రీ శ్రీ కళా వేదిక ప్రపంచ తెలుగు సాహిత్య ఉత్సవాలు జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ అధ్యక్షతన తాడేపల్లిగూడెంలో 30 గంటల పాటు నిర్విరామంగా జరిగాయి. ఇందులో ప్రధానం గా కూచిపూడి నృత్యం, జానపద కళారూపాలు, పౌరాణిక పాత్రల ఇతివృత్తాల సన్నివేశాలు,కవుల ఆలోచనలోంచి జాలువారిన కవితల సమూహారాలు పద సన్నివేశాలతో కవి సమ్మేళనాలతో అంగరంగ వైభవంగా జరిగాయి. అందులో భాగంగానే శ్రీ శ్రీ కళా వేదిక వారి ఆహ్వానం మేరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కవి నాళ్ళం శ్రీనివాస్ తన కవిత గానాన్ని వినిపించినందుకు గాను శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహక కమిటీ షీల్డ్ ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.ఈ సందర్భం గా కవి నాళ్ళ%శీ% శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలుగు భాషను బ్రతికించేందుకు తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు శ్రీ శ్రీ కళా వేదిక ఎవరు చేయలేని పనిని చేసి చరిత్ర సృష్టిస్తున్న ఘనత కత్తి మండ ప్రతాప్, వారి అనుచర కమిటీ కే దక్కుతుందని అన్నారు.ఒక్క రూపాయి కూడా కవుల నుండి తీసుకోకుండా కవులను కొత్త తరం కవులను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహక కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు.

# ములుగు అభివృద్ధే లక్ష్యం..

- మారుమూల ప్రాంతాలకు ప్రాధాన్యత
- నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా..
- మంత్రి సీతక్క.. ములుగులో ఘన స్వాగతం..

ములుగు (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 17:

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర నూతన మంత్రిగా పదవీ బాధ్యత చేపట్టి, మొదటిసారిగా ఆదివారం స్వంత నియోజకవర్గం ములుగు చేరుకున్న సందర్భంగా ఆమెకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని నేను ఎప్పుడూ మరిచిపోలేనని అన్నారు. నన్ను అత్యంత మెజారిటీతో గెలిపించి, అత్యున్నత హోదా అందించి మంత్రిని చేసిన ప్రజలందరికి నా ధన్యవాదాలు తెలియజేశారు. ములుగు ప్రజలందరికీ నేను రుణపడి ఉన్నానని, నామీద మీరు ప్రదర్శించే అభిమానం నాకు ఆస్తులని అన్నారు. వెనుకబడిన ప్రాంతమైన ములుగు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించడంతోపాటు ములుగు నియోజకవర్గ



అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యతనిస్తానని ప్రకటించారు.

## ఆత్మకూరు-జాకారం మధ్య భారీ ర్యాలీ..

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ బాధ్యత చేపట్టి మొదటిసారిగా స్వంత నియోజకవర్గం చేరుకున్న సీతక్కకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆత్మకూరు నుండి జాకారం వరకు భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీతక్కను గజమాలతో సత్కరించారు. ములుగు జిల్లాలోని మహమ్మద్ గౌస్ పల్లి, మల్లంపల్లి, పందికుంట, జాకారం గ్రామంలో ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలు, అడుగడుగునా బ్రహ్మరథం పట్టి, గజమాలలు, పూలమాలలతో సత్కరించారు. నృత్యాలు, ఆటపాటలతో అత్యంత కోలాహలంగా భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా జీతాలు లేవు..

మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 17:




మిర్యాలగూడ మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లింపు జరగడం లేదు. మున్సిపాలిటీలో శానిటరీ వాటర్ సప్లై ఇంజనీరింగ్ ఆఫీస్ స్టాఫ్ లకు మొత్తం 400 మంది పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరి అందరికీ ఇరవై వేల రూపాయలు లోపే వేతనాలు వీరికి రెండు నెలలుగా జీతాలు చెల్లించటం లేదు. ఇటీవల కాలంలో శానిటరీ విభాగానికి చెందిన వారికి ఒక నెల జీతం మరియు వాటర్ సప్లై విభాగాల సిబ్బందులకు రెండు నెలల వేతనం ఈ రోజు వరకు చెల్లించటం జరగలేదు. చాలి చాలని వేతనాలతోనే జీవితాన్ని నెట్టుకు వస్తున్న వారికి వేతనాలు చెల్లింపులు ఆలస్యం కావడం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరందరూ 15 నుంచి ఇరవై వేల లోపు జీతగాళ్లే మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి కిందిస్థాయి సిబ్బందికి వేతనాలు వెంటనే చెల్లించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. వేతనాలు చెల్లింపు విషయంలో నెలవారి చెల్లింపు జరగకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీకి ఆదాయం తెచ్చే విషయంలో, మున్సిపాలిటీ మంచి పేరు తెచ్చే విషయంలోన ఈ సిబ్బంది పని కొలమానంగా ఉంటుంది. అయినప్పటికీ వారికి వేతనాలు చెల్లించుట ఆలస్యమవుతుంది. సంబంధిత కాంట్రాక్టర్ వేతనాల కోసం చెక్కులు తీసుకువెళ్లిన నేటికీ వేతనాలు చెల్లించలేదని కొంతమంది అంటున్నారు. జీతాలు రాని సిబ్బంది వేతనాల కోసం అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదు రెండు నెలలు పూర్తిచేసుకొని మూడో నెలలో అడుగుపెడుతున్న జీతాలు చెల్లింపు మాత్రం జరగటం లేదు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నెలవారీగా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు

- నెలకు దాదాపు రెండు నుంచి మూడు వేల బస్సు చార్జీ మిగులుతుంది అన్న మహిళలు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 17

అచ్చంపేట నియోజకవర్గం ఆర్టీసీ బస్టాండ్ లో నేటి ఫోకస్ మహిళా ప్రయాణికులను సంప్రదించగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో మహాలక్ష్మి గ్యారెంటీ ద్వారా అక్కడ ఉన్నటువంటి మహిళ నాలుగు నుంచి ఐదు రోజులు హైదరాబాదు నుండి అచ్చంపేటకు రవాణా చేస్తుందని తెలపగా నెలకు దాదాపు రెండు నుంచి మూడు వేల రూపాయలు నాకు మిగులుతున్నది అని తెలియజేయడం జరిగింది దీనివల్ల నా కుటుంబ పోషణ కోసం 3000 మిగిలించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది కావున ఇలాంటి ప్రభుత్వానికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేశారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న జడ్పిటిసి అనురాధ..

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- ( నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 17

ఉమ్మడి అమ్రాబాద్ మండల పరిధిలోని వెంకటేశ్వర్ల బావి గ్రామానికి చెందిన పోతుల క్రాంతి కుమారుడే నామకరణ మహోత్సవంలో మరియు మననూర్ గ్రామంలోని దాసరి శివకుమార్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మండల జెడ్పిటిసి డాక్టర్ అనురాధ ఈ కార్యక్రమంలో మన్ననూర్ గ్రామ ఎంపీటీసీ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పిట్టల సురేష్, ఎండి బాబా మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుప్తనిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తుల వేట?

- వీరబ్రహ్మేశ్వర స్వామి ఆలయం సమీపంలో డిటెక్టర్ తో తనిఖీలు
- గోప్యంగా డిటెక్టర్ తో తనిఖీలు చేస్తున్న వారిని వీడియోలో బంధించిన వైనం..

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 17:**

గుప్త నిధుల బేటలు గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు అచ్చంపేట పట్టణంలో ఉన్న వీరబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సమీపంలో మెటల్ డిటెక్టర్ సహాయంతో గుట్టు చప్పుడు కాకుండా గుప్తనిధుల కోసం వేట కొనసాగిస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ముగ్గురు వ్యక్తులు ఆలయ సమీపంలో సీక్రెట్ గా మెటల్ డిటెక్టర్ తో తనిఖీలు చేస్తుండగా చుట్టుపక్కల వారికి అనుమానం రావడం పట్ల ఓ బిల్డింగ్ పై నుండి ఆ ముగ్గురిని వీడియోలు బంధించడం జరిగింది. కొంతమంది గత కొంతకాలంగా గుప్తనిధుల కోసం పురాతనమైన ఆలయాలను ఎంచుకొని ఇదే పనిగా కొనసాగుతుంన్నాయని ఊహగానాలు వినిపిస్తున్నాయి. స్థానికుల అంగ బలంతో ఎవరికి ఎలాంటి డౌట్లు రాకుండా గుర్తుతెలియని వ్యక్తులతో ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారు. నల్లమల ప్రాంతంలో పురాతన ఆలయాలపై గుప్తనిధుల కోసం ప్రత్యేక దృష్టి పెట్టి ఎవరు లేని సమయంలో దేవాలయాలను టార్గెట్గా పెట్టుకొని ఎవరు లేని సమయంలో గుప్త నిధుల వేట కొనసాగిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.....? అచ్చంపేట పట్టణంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటుంటే ఎవరు లేని ప్రదేశాల్లో గుప్తనిధుల వేటగాళ్లు మరింత రెచ్చిపోతున్నారన్న దానికి ఇదే ప్రత్యక్ష సాక్ష్యం. ఏది ఏమైనా గుప్త నిధులకు సహకరిస్తున్న ముఠాలను సంబంధిత పోలీసులు ప్రత్యేకంగా సాధించి అదుపులోకి తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునారు అర్థం కాకుండా పురాతనమైన ఆలయాలపై ప్రత్యేకంగా పట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందంటున్నారు.

.....అసలు వీళ్ళు గుప్తనిధుల కోసం వచ్చారా..... ఇంకేమైనా పని ఉందా.... గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర మోటర్ డిటెక్టర్ పరికరం ఎందుకు ఉన్నట్లు అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. వీళ్ళ దగ్గర మోటర్ డిటెక్టర్లు ఎందుకు ఉన్నాయి అన్న కోణంలో ప్రజలు ప్రశ్నార్థకంలో పడ్డారు. వీరిపై పట్టణ ప్రజలు ఫిర్యాదు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మరి కొంతమంది చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అచ్చంపేట పట్టణంలోని పొట్ట పగలే ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం సమీపంలో మోటర్ డిటెక్టివ్ సహాయంతో తనిఖీలు చేయడం ఏంటి అని పలువురు చర్చించుకుంటున్నారు.





# ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందాల్సిందే..

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- విశ్రాంతి ఉద్యోగుల శేష జీవితం గడపాలన్న

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి )ఆర్ భరత్ డిసెంబర్ 17**

అచ్చంపేట నియోజకవర్గం లో విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగము పొందిన ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందవలసింది అని అన్నారు అదేవిధంగా పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు సకాలంలో వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు విశ్రాంతి ఉద్యోగులు వారు శేష జీవితాన్ని గడపాలని కోరుకున్నారు. వారు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పుడు వారి సేవలో ప్రజలకు కొరకే అంకితం చేశారని గుర్తు చేశారు ఉద్యోగం విరమణ అనంతరం వారికి హక్కులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన అన్నారు అదేవిధంగా నియోజకవర్గంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా స్వేచ్ఛ వాతావరణం విధులు నిర్వహించుకోవాల్సిందిగా సూచించారు



# అయోధ్య రామ మందిర అక్షింతలు ప్రతి హిందువు స్వీకరించాలి

**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్17:**

హిందువుల చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం పూర్తయింది. అయోధ్యలో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా రాతి కట్టడాలతో భవ్యమైన మందిరాన్ని ప్రజలందరూ కలిసి నిర్మించుకున్నాం. జనవరి 22వ తారీఖున మందిర నిర్మాణం ప్రారంభం కాబోతుంది. ఈ సందర్భంగా రామ మందిరంలో పూజలు చేసిన అక్షింతలను ప్రతి ఇంటికి అందజేయాలని ఉద్దేశంతో అయోధ్య నుంచి పంపించడం జరిగింది. ఈ అక్షింతలను ఆదివారం సాయంత్రం మాడులపల్లి టోల్ గేట్ నుంచి శోభాయాత్రగా మాడుగులపల్లి మండల కేంద్రానికి తీసుకురావడం జరిగింది. ఈ శోభాయాత్రలో హిందూ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అక్షింతలు మాడుగులపల్లి మండలంలోని ప్రతి హిందూ బంధువులకి హిందు వాహిని నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు పందిరి మధు సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుంది.





# నడిరోడ్డు మధ్యలో నుంచి పారుతున్న మురికి కాలువ

- ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 17**

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వార్డ్ నెంబర్ 2 సాయి నగర్ కాలనీలో నడిరోడ్డు మధ్య పారుతున్న మురికి కాలువ ఎన్నిసార్లు వివరించినా పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు సంబంధం కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మల చెప్పిన పట్టించుకోవడం లేదు కాలనీ కి సంబంధించిన ఏమైనా పనులు వస్తే వారి అనుచరుల ఇళ్ల మధ్యనే చేయించుకోవడం జరుగుతుంది కానీ ఎక్కడ ఉన్న సమస్యపై దృష్టి సాధించడం లేదు దీనివలన దోమల బెడద ఎక్కువ కాలనీ వాసులు విష జ్వరాలకు గురి అవుతున్నారని చెప్పారు కనీసం దోమల మందు కూడా కాలనీలో స్ప్రే చేయడం లేదని తెలియజేశారు మున్సిపాలిటీ అధికారులకు చెప్పినప్పుడు మీ కాలనీ కౌన్సిలర్ కు చెప్పండి వారు చెప్పుతేనే మేము చేస్తామని డొంకతిరుడు సమాధానం చెబుతున్నారు అనే కాలనీ వాసులు తెలియజేశారు.

**మున్సిపాలిటీ కమిషనర్ వివరణ..:** అచ్చంపేట నియోజకవర్గం మునిసిపాలిటీ కమిషనర్ను వివరణ కోరగా అది ఇప్పుడు శాంక్షన్ లో లేదు ఏసీ మీటింగ్ అయిన తర్వాత శాంక్షన్ భేటీ పని పూర్తి చేస్తామని తెలియజేశారు.

# అచ్చంపేట మున్సిపాలిటీ 9వ వార్డులో ఇళ్ల మధ్యలో నీరు

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 17**

అచ్చంపేట పట్టణంలోని తొమ్మిదో వార్డ్ లో కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఇళ్ల మధ్యలోకి మురుగునీరు చేరి రహదారులు మురికి కాలువలుగా తలపిస్తున్నాయి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక డ్రైన్లన్నీ ఉప్పొంగడంతో కాలనీలోని ఇండ్ల మధ్య రహదారులపై భారీగా మురుగునీరు చేరింది రోజుల తరబడి మురుగునీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసాలుగా మారడంతో ప్రజలను రోగాల బారిన పడుతున్నారని చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

